విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, ఆగస్టు 2025

రామకృష్ణకు రాఖీ కట్టిన అక్కినేని వనజ

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : రాఖీ పండుగను పురస్కరించుకుని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకు సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ రాఖీ కట్టారు. సీపీఐ జిల్లా మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా వనిజ, అనంతపురం మహిళా సమాఖ్య నాయకురాళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పందులను దూరంగా పెంచండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ పంచాయతిలో పందుల బెడద అధికంగా ఉందని దీనివల్ల పారిశుధ్య సమస్యలు, అంటు వ్యాధుల వ్యాప్తి చందే అవకాశాలు ఉన్నందున పందుల యాజమాన్యం పట్టణానికి దూరంగా పందులను పెంచుకోవాలని ఉరవకొండ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పందుల వల్ల కలిగే అనర్థాలపై పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించమన్నారు. పందులను ఊరికి దూరంగా పెంచుకోవాలని ఇప్పటికే అనేకమార్లు యాజమాన్యాలకి నోటీసులు పంపినప్పటికీ వారు స్పందించడం లేదన్నారు. పందులు చెత్త కుప్పల వద్ద, వీధులలో తిరుగుతూ పారిశుధ్య సమస్యలను పెంచడమే కాకుండా దోమలు వృద్ధికి కారణమవుతున్న అన్నారు. పందుల కారణంగా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ముఖ్యంగా వర్షాకాలంలో పందుల వలన కలిగే మురికి, దుర్వాసన ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తమయం అన్నారు. రహదారులలో వాహనాలుకు అడ్డంగా వచ్చి ప్రమాదాలకు కూడా కారణం అవుతున్నాయి అన్నారు. పందు లను ఊరికి దూరంగా పెంచాలని నిబంధనలు ఉన్నా వాటిని పాటించడం లేదన్నారు. మూడు రోజుల్లోపు ఊరికి దూరంగా తీసుకెళ్లి పెంచాలన్నారు. లేదు పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమం చంద్రన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బెంగళూరు హెయిర్ సెలూన్ షాప్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయి బ్రాహ్మణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ అర్హులైన నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్‌ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ జీవో విడుదల చేయడంపై సీఎం చంద్రబాబునాయుడుకి ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి ఎం మల్లికార్జున,నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ పార్లమెంట్ సభ్యులు ఎం.వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టును రైతులకు విక్రయించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: చెత్త సంపద కేంద్రాలలో తయారు చేసేవర్మీ కంపోస్టు ఎరువును రైతులకు విక్రయించి పంచా యతీలకు ఆదాయం పెంచాలని డీఎల్పీఓ నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండలంలోని శ్రీధరగట్టగ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి సేంద్రియ ఎరువుల తయారీ ,చెత్త నిర్వహణ, సేక రణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. పంచాయతీకి ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలన్నారు. గ్రామాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ దాస్, పంచాయతీ కార్యదర్శ శివన్న తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం టెక్నాలజీస్‌పై సదస్సు

విశాలాంధ్ర - జేఎన్టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఆర్యభాట్టా ఆడిటోరియంలో మంగళవారం అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సంయుక్తంగా డైరెక్టరేట్ అఫ్ ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ పై అధ్యాపకులకు తొలిసారి అవగాహన సదస్సును ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ..త్వరలో సీఎం చంద్రబాబుతో విశ్వవిద్యాలయంలో క్వాంటం టెక్నాలజీస్‌ను ప్రవేశపెడుతున్నామని తెలిపారు.క్వాంటం కంప్యూటింగ్‌లో మెలుకువలు, డ్రోన్ టేణాళాఈఏపీ లో నైపుణ్యం, సిక్స్ సిగ్మా మెథడ్ అమలు పరచడానికి కావలసిన స్కిల్స్ లో ప్రవేశపెడతామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ అమరావతిలో క్వాంటమ్ వ్యాలి సీఎం చంద్ర బాబు ఏర్పాటు చేయటంలో విద్యార్థులు మంచి ఉన్నతమైన మరియు, ఇండస్ట్రీ నైపుణ్యానికి సం. ప్రమాణాలను, విద్యార్థులను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని, పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ నులి పురుగుల నిర్మూలన

విశాలాంధ్ర- యాడికి: జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ,అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు, ఒక సంవత్సరం నుంచి 19 సంవత్స రాల వరకు విద్యార్థినీ విద్యారులకు ఆల్బెండజోల్ మాత్రల్ని మధ్యాహ్న భోజనం తర్వాత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాసెప్ప ప్రధానోపాధ్యాయులు,సిహెచ్ జుబేదా సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడు ,శోభా కుమారి, ఉపాధ్యాయులు ,ఎం. ఎల్. హెచ్. పి లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు సచివాలయం 2 కార్యాలయం ఆవరణం నందు శిలాఫలకం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణను కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ మంగళవారం ఆవిష్కరించారు. హర్ ఘర్ తిరంగా సందేశాన్ని చదివి ప్రజలకు అధికారులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏవో కేశవ, ఏపీవో పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్, పంచాయతి సెక్రటరీ రమాదేవి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జయప్రకాశ్ గౌడ్,బొమ్మయ్య, అంకేభీమ,నారాయణస్వామి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది మండలప్రజలు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: నియోజకవర్గంలోని ప్రతి యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగు యువత, తెలుగు రైతు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జెసి. ప్రభాకర్ రెడ్డి నిత్యం తాడిపత్రి పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి తాపత్రయపడుతూ, కొన్ని సమయాలలో కోపోద్రేకంగా కొందరిని మాట్లాడి ఉండవచ్చు, కానీ ఆయన ప్రధాన ధ్యేయం తాడిపత్రి తనదేనని, తాడిపత్రి నియోజక వర్గ, పట్టణ అభివృద్ధికి కృషి చేయడమేనన్నారు. అందులో భాగంగానే పెద్దవడుగూరు మండలంలో సాగునీటి కాలువలను మరమ్మతులు చేయించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూసామన్నారు. పట్టణంలో అండర్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకు ఎస్టిపి వన్, ఎస్టిపి టు వద్ద మరమ్మతులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గ, పట్టణ వ్యాప్తంగా ఉన్న యువకులకు స్థానికంగా కాకపోయినా హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలలో యువకులకు ఉద్యోగుల కల్పన కల్పిస్తామన్నారు. కానీ యువకులు కొంతమంది ఉద్యోగం కల్పిస్తామంటే తక్కువ జీతంని వెళ్లకుండా ఉండారు. ఆ తక్కువ జీతమే రాబోవు రోజుల్లో జీతం పెరుగుతూ పోతుందని, ఈ విషయాన్ని యువకులకు తల్లిదండ్రులు తెలియజెప్పి వారిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. తాడిపత్రి అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడుని అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15 న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరేడ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. పంద్రాగస్టు రోజున నిర్వహించే పరేడ్ కోసం పోలీసు సాయుధ బలగాలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేస్తున్నాయి. జిల్లా ఎస్పీ సాయుధ బలగాల పరేడ్ సాధనను మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా సాయుధ బలగాల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. ఆతర్వాత పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి సాయుధ బలగాలను నిశితంగా పరిశీలించారు. పంద్రాగస్టు రోజున సమర్థవంతంగా పరేడ్ నిర్వహించేందుకు అవసరమైన మెళకువలు, సూచనలు చేశారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్, ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు . జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

అనంత జనసంద్రం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : అనంత పట్టణం రెడ్ షర్ట్ కవాతుతో జనసంద్రగా మారింది. మంగళవారం అనంతపురం జిల్లా సీపీఐ మహాసభ సందర్భంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ వందేళ్ల చరిత్ర కలిగిన వైనాన్ని చాటి చెబుతూ అనంత పురం నగరంలో సీపీఐ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. రెడ్ షర్ట్ వాలంటీర్లు ర్యాలీకి ముందు భాగంలో వంద జెండాలతో నడిచారు. ర్యాలీకి ముందు భాగంలో సీపీఐ అగ్రనాయకులు రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ,జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున కార్యవర్గ సభ్యులు ఎండి సంజీవులు, రాజారెడ్డి, చంద్రానాయక్, మహిళ సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ప్రజా సంఘాల నాయకులు నడిచారు. స్థానిక ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుండి టవర్ క్లాక్ మీదుగా రాజు రోడ్డు వెంబడి సప్తగిరి సర్కిల్, కేఎస్సార్ డిగ్రీ కాలేజ్ వరకు భారీ ర్యాలీ సాగింది. ర్యాలీలో గురవయ్యల డప్పు వాయిద్యాలు, చిన్నారుల కోలాటాలు, ప్రజానాట్యమ ండలి పాటలతో ఉత్సాహభరితంగా కొనసాగింది. నియోజకవర్గాల వారీగా ర్యాలీలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు నడిచారు. ఈ ర్యాలీలో అనంత పురం నుండి నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణ య్య , కృష్ణుడు, నాయకత్వం వహించారు. రాప్తాడు నియోజకవర్గ నుండి నియోజకవర్గ కార్యదర్శి మేకల రమేష్, సహాయ కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ నాయకత్వం వహించారు. శింగనమల నియోజకవర్గం నుండి సిపిఐ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించేందుకు, కత్తి నారాయణస్వామి నాయకత్వం వహించారు. కళ్యాణ దుర్గం నియోజ కవర్గం నుండి వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్ర మానికి నియోజకవర్గ కార్యదర్శి జి.గోపాల్ నాయకత్వం వహించారు. ఉరవకొండ నియోజకవర్గం మల్లికార్జున, తాడిపత్రి నియోజకవర్గం, రంగయ్య, చిరంజీవి, రాయదుర్గం నియోజకవర్గం, నాగార్జున గుంతకల్లు నియోజక వర్గానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి,నాయకత్వం వహించి పార్టీ నాయకులను కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలైన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, మహిళా సమాఖ్య నుండి పార్వతి ప్రసాద్, పద్మావతి, వ్యవసాయ కార్మిక సంఘం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, కందుకూరు నాగరాజు, ఏఐవైఎఫ్ నుండి ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.కోటేష్, కె.సంతోష్ కుమార్,ఏఐఎస్ఎఫ్ నుండి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయప్పలు నాయకత్వం వహించారు. ఆయా సంఘాలకు నాయకత్వం వహించారు. ర్యాలీ బహిరంగ సభ విజయవంతం కావడం నాయకత్వం వహించిన నాయకులు ఆనందం ఉప్పొంగింది అదేవిధంగాయి క్రమశిక్షణతో కార్యకర్తలు మలుచుకోవడం జిల్లా నాయక త్వాన్ని అబ్బురపరిచింది మహాసభల సందర్భంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా విజయవంతం అయినందుకు రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరు

- ▶▶హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- ▶▶విద్యార్థుల హక్కులను కాలరస్తున్న జీవోలను రద్దు చేయాలి
- ▶▶ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు
- ▶▶ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రమణ

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ దగ్గర ఉన్న ప్రభుత్వ హాస్టల్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రమణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి.రమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హను మంతురాయుడు, కుళ్లాయి స్వామి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటు వంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్‌ని కొనియాడారు. 1936 ఆగస్టు 12 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండు చేశారు. విద్యా సంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ధి కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు. దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా, యాదవ్ మంజునాథ్, వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర సహాయ కార్యదర్శి సమీర్ నగర నాయకులు సాయి, మంజు తదితరులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ ముఖ ద్వార దగ్గర జెండా ఎగరవేయు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు హాజరై ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఏఐఎస్ఎఫ్ ఆనాటి నుండి ఆనాటి వరకు విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నారు. ఈ కార్యక్రమంలో రమణ, అంకన్న, కల్లప్ప, సుబ్బరాయుడు, సాయి మహేష్, జగదీష్, రాజు, వినోద్, విలియమ్స్, సాయి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, ఆగస్టు 2025

నీటి సమస్యపై మంత్రి సత్వర చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: గత రెండు రోజులుగా పట్టణంలో కురిసిన ఏక దాటి వర్షాల కారణంగా అనేక రహదారులపై వర్షపునీరు నిలువ ఉండి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణమే సంబంధించిన అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించడం జరిగిందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాధిని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిల్వ ఉన్న నీటిని ప్రత్యేక మోటార్లను ద్వారా తొలగించడం జరిగిందని తెలిపారు. తదుపరి కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి అండర్ ప్యాసేజ్ బ్రిడ్జి వద్ద తరచుగా ఎదురయ్యే నీటి నిర్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి తగిన చర్యలను వెంటనే ప్రారంభించాలని సూచించడం జరిగిందని తెలిపారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలు... సంస్కృతి సేవా సంస్థ -బి ఎస్ వి ఎస్ ఎస్ సౌజన్యంతో వికలాంగులకు కృత్రిమ అవయాలు పంపిణీ త్వరలో చేస్తామని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి అహర్నిశలు, ధర్మవరం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా వికలాంగుల పునరావసానికి, హైదరాబాద్ శాఖ సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో నియోజకవర్గంలోని వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. వికలాంగులకు కృత్రిమ కాళ్లు, కృత్రిమ చేతులు, కర్రలు, వీల్ చైర్లు వంటి అనేక సహాయక పరికరాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సేవలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వికలాంగులు శారీరిక అడ్డంకుల వల్ల వెనుకబడిపోకుండా సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగుతారని తెలిపారు.

మున్సిపాలిటీకి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మున్సిపాలిటీకి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కదిరి మున్సిపల్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కదిరి పట్టణము నందు గల పాత మునిసిపల్ కార్యాలయ భవనమును మరియు హిందూపురంరోడ్డు నందు గల పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనము శిథిలావస్థ దశలో ఉన్నందున వాటిని పడగొట్టి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించుటకు, హిందూపురం రోడ్డు నందు శిథిలావస్థ దశలో ఉన్న పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనమును పడగొట్టి మల్టి లెవల్ పార్కింగ్ నిర్మించుటకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ ఛైర్పర్సన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, కదిరి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ నరసింహా మూర్తి తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్ల వలలో రూ.70 వేలు మాయం

ప్రభుత్వాధికారిన అంటూ ఫోన్లో మాయ మాటలు

కన్నీరు మున్నేరైన తోపుడు బండి నిర్వాకుడు



విశాలాంధ్ర-లేపాక్షి : ప్రభుత్వ వెలుగు కార్యాలయం నుండి మాట్లాడుతున్న మీ ఇంటిలోని మహిళకు సంఘం డబ్బులు పంపించాలి ఒకసారి మీ ఫోన్ పే ఓపెన్ చేసి అలర్ట్ బెల్ కొట్టండి అని చెప్పడంతో అవగాహన లేని బాధితుడు బెల్ పై క్లిక్ చేయగానే సైబర్ మోసగాళ్ల వలకు 70 వేలు మాయమైన సంఘటన సోమవారం మధ్యాహ్నం లేపాక్షిలో చోటుచేసుకుంది. నంది విగ్రహం వెనుక భాగంలో తోపుడు బండి పై హోటల్ నిర్వహించే లేపాక్షి చెందిన ఇస్మాయిల్ కు సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో 9211973266 నెంబర్ నుండి ఫోన్ రావడంతో ఫోన్ తీసి మాట్లాడిన ఆయనకు సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్లో ఈరోజు సాయంత్రం 40, వేలు అకౌంట్లో జమ అవుతుందని వెంటనే ఫోన్ పే ఓపెన్ చేయాలని తెలిపారు. అవగాహన లేని ఇస్మాయిల్ మహిళా సంఘాలలో లోన్లు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. మోసగాళ్ల మాటలు నమ్మిన బాధితుడు ఫోన్ పే ఓపెన్ చేసి నా అకౌంట్లో 70 వేలు ఉందని తెలిపాడు. వెంటనే అలర్ట్ బటన్ నొక్కుమని చెప్పాడు. ఆ వెంటనే మొదటిసారి 44490 రెండవసారి 17103 మూడవసారి 8201 డబ్బులు పోయినట్టు మెసేజ్ రావడంతో మోసం జరిగిందని తెలుసుకున్న బాధితుడు కుమార్తె ఫోన్లో అతను వాదించగా మొత్తం మీ అమౌంట్ మీ అకౌంట్ కు వస్తుందని తెలిపి ఫోన్ పెట్టేసినట్టు బాధితుడు తెలిపారు. అనంతరం చుట్టూ పక్కల వారికి ఫోన్ చూపించి ఆరా తీయగా మోసగాళ్ల చేతిలో మోసపోయినట్టు తెలుసుకున్న బాధితుడు మంగళవారం ఉదయం లేపాక్షి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అయితే నాకు నలుగురు కూతుర్లు చదువుకుంటున్నారని ప్రభుత్వం ద్వారా ముగ్గురు పిల్లలకు తల్లివందనం పడిన డబ్బులు రోజు పనిచేసే హోటల్ డబ్బులు పిల్లల చదువుల కోసం అకౌంట్లో పెట్టుకున్నానని కన్నీరు మున్నీరయ్యాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేంద్ర తెలిపారు. దీనిపై స్పందించిన ఆయన ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండడమే కాకుండా తమ వ్యక్తిగత వివరాలను తమకు తెలియని వారికి తెలుపకూడదని సూచించారు.

ముగిసిన రాఘవేంద్రుడి ఆరాధన



విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం శాఖలో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 12వ తేదీ వరకు స్వామివారి 354వ ఆరాధన మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని విచారణ కర్త పద్మనాభచార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గవ రోజు మంగళవారం ఇతరారాదన కార్యక్రమంలో భాగంగా విశేష పంచామృత అభిషేకం, కనక మహా పూజ, పల్లకి సేవ, మహా మంగళహారతి తదితర కార్యక్రమంలో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించామని అర్చకులు నిర్వహించారని తెలిపారు. చివరి రోజున స్వామి వారు చంద్రప్రభ అలంకరణలు భక్తాదులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనల తోపాటు వివిధ పూలలతో అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సేవా కార్యకర్తలు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: స్వయం ఉపాధితో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం బ్యాంకు రుణాలను అందిస్తోందని వెలుగు ఏరియా కో ఆర్డినేటరు రవీంద్ర తెలిపా రు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ, రాయితీ పథకాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, వైస్ ఎంపిపి మళ్లారి లక్ష్మి దేవి, ఇఓపిఆర్డీ అంజినప్ప, వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహ మ్మద్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం నందు స్కిల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు ,టి.పి.ఓ బి.బాల జోషి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో ఈనెల 14 నుండి "మిస్‌డేటా ఎం ఐ ఎస్ డేటా అనాలసిస్ట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కోర్సును ప్రారంభించడం జరుగుతుందని ఇందుకు 10 వ తరగతి , ఇంటర్ పాస్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు డిగ్రీ (బి ఎ అండ్ బీకాం) చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. తదుపరి వివరాలకు 9182288465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు నేరుగా సంప్రదించవలసినది గా తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు.

దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్సికే పురం, మిగతా కాలనీలలోని పేద ఆర్యవైశ్య కుటుంబాలలో దురదృష్టవశాత్తు ఎవరైనా మృతి చెందితే వారి దహన సంస్కారాల కోసం ఆ కుటుంబాలకు శ్రీ వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతనకిస్తోంది. ఇందులో భాగంగా ధర్మవరం చిన్న పిల్లల ఆసుపత్రి డాక్టర్ బి వి సుబ్బారావు అండ్ సన్స్ వారు ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా 5000 రూపాయల నగదును వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ వారికి అందజేశారు. మరొక దాత విఆర్‌సి గుప్తా అండ్ డాటర్స్ వారు కూడా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు అని వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్రశాల నారాయణశెట్టి, ఉపాధ్యక్షుడు జయంతి అమర్నాథ్ తెలిపారు. ఆర్యవైశ్యులకు వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ ఎప్పుడూ కూడా అండదండలుగా ఉంటుందని తెలిపారు. అనంతరం వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ వారు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం సాయి, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు తాగునీటి సరఫరా ఉండదు

విశాలాంధ్ర-కదిరి: పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ నుండి పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీరు రెండు రోజుల పాటు సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్ కుమార్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మొలక వేముల క్రాస్ వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మ కాలి పోవడంతో నీటి సరఫరాలో రెండు రోజులు(13,14) అంతరాయం ఏర్పడుతుందని పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - బుక్కపట్నం : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాజరైన డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నులిపురుగుల వలన కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం : అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఏఐఎస్ఎఫ్ ఎస్కే యూనివర్సిటీ కార్యదర్శి లక్ష్మీ దుర్గయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహ మూర్తి జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, ఆగస్టు 12, 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గౌరీ శంకర్, తేజ, అమర్నాథ్, అజయ్, హేమంత్, అబ్బాస్, శశి కుమార్, వంశీ, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలోని శ్రీతుమ్మలమారిమ్మ దేవాలయం ఆవరణంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మండల అధ్యక్షుడు డియల్.యంజారే గౌడ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, సమన్వయకర్త వ ఈరలక్కప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల సమయంలో అనేక హామీలతో ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారని అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర జడ్పిటిసి భూతరాజు ముత్తుకూరు సర్పంచ్ జగదాంబ కిష్టప్ప. సర్పంచులు హనుమంతరాయప్ప,కవితఓబన్న హులిరాజు, ఎంపీటీసీలు పాతలింగప్ప,సుశీల,భోజరాజు,పుష్పలత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తుకు పొజీషన్ సర్టిపికేట్ తప్పనిసరి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని 12పంచాయతీలు, 84 గ్రామాల ప్రజలు గృహ నిర్మాణ మంజూరు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తప్పని సరిగా పొజీషన్ సర్టిపేకేట్ ను గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో అందజేయాలని ఆ శాఖ ఏఈ రాజేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరుకు మండల వ్యాప్తంగా దాదాపు 1500 మంది గృహ నిర్మాణం కోసం ధరఖాస్తు చేసుకోగా అందులో 200 మంది దాక రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయని అన్నారు. సుమారు 1300 మంది పొజీషన్ సర్టిపికేట్ లు కార్యాలయంలో అందజేయల్సి ఉందని అన్నారు. ఈ విశయంపై తహశీల్దార్ కార్యాలయంను సంప్రదించారు. దరఖాస్తు చేసిన వారు కేవలం 400 మంది మాత్రమే ఉన్నట్లు తెలిపారు. పొజిషన్ కు అప్లేచేసుకున్న వారికి సర్టిపికేట్‌లు మంజూరు చేయాలని, మిగిలిన వారు అప్లే చేసుకునేలా ఈ పని త్వరతగితిన పూర్తి అయ్యేలా అదికారులు ఆదేశించారని ఈ మేరకు విశయాన్ని డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ కు తెలియజేశామని అన్నారు. ధరఖాస్తుతో పాటు అందుకు అవసరమైన డాక్యుమెంట్‌లు అన్ని కార్యాలయంలో సమర్పిస్తేనే లబ్ధిదారులకు న్యాయం చేయగలమని సూచించారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ నుండి, గాంధీ సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు "భారత్ మాతా కి జై, వందే మాతరం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ "హర ఘర్ తిరంగ ర్యాలీ యొక్క ఉద్దేశంను తెలియ జేస్తూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పైనా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ తత్వాన్ని, స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తుచేసుకోవడం జరిగినది. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, అధ్యాపకులు రామన్న, చంద్రమోహన్, శివన్న, విద్యార్థులు, పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాల నుంచి నుంచి జయప్ప, విద్యార్థులు, శ్రీ సత్యసాయి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్ర, విద్యార్థులు, ఎన్డీప కూటమి నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా ర్యాలీలో పాల్గొన్నారు.

జాతీయ ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ లో యూజీసీ మార్గ దర్శకాలకు అనుగుణంగా జాతీయ ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. "సే నో టు ర్యాగింగ్ - బిల్డ్ ఎ రెస్పెక్ట్‌ఫుల్ క్యాంపస్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమం ర్యాగింగ్ పట్ల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ సాయిరామ్ పట్నాయక్, రిజిస్ట్రార్, చట్టపరమైన చట్రాన్ని, విశ్వవిద్యాలయం యొక్క ర్యాగింగ్ వ్యతిరేక విధానాన్ని వివరించారు, క్యాసర్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ పరమేష్ హెచ్, విద్యార్థుల భద్రత, గౌరవానికి విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను తెలియజేశారు,విద్యార్థి నాయకుల, అధ్యాపక సభ్యులు ర్యాగింగ్ లేని వాతావరణం మరియు సహచరుల బాధ్యత యొక్క ప్రాముఖ్యతను చర్చించారు. యూ జి సి ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులు కాల రాస్తే ఊరుకోం

విశాలాంధ్ర-కదిరి: ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కదిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ సురేంద్ర చౌదరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా శేషం మహేంద్ర మాట్లాడుతూ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటు వంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ పని కొనియాడారు. ఆగస్టు 12, 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గణేష్, నవీన్, మహేష్ బాబు, శ్రీనివాసులు, ప్రకాష్, సిద్దిక్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్‌గా వెంకటరమణ

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని రంగేపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సీనియర్ తెలుగుదేశం నాయకులు వెంకటరమణ రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్డీఏ కూటమి నియమించినట్లు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు సగర కులస్తులకు ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి వారి అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి చేస్తానని సగర కులస్తులు ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, అవకాశాలు కూటమి ప్రభుత్వం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని, అదేవిధంగా నా మీద నమ్మకం ఉంటే ఈ పదవి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ కు, బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జూడో క్రీడాకారుల ప్రభంజనం

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్య సాయి: ఈనెల 10వ తారీఖున విజయవాడ సమీపంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ జూడో క్రీడలలో 9మంది అబ్బాయిలు 9మంది అమ్మాయిలు పాల్గొంటే. నాలుగు గోల్డ్ మెడల్స్ మూడు సిల్వర్ మెడల్స్ ఎనిమిది బ్రాంచ్ మెడల్స్‌తో ఓవరాల్ ఛాంపియన్స్ సాధించారు. వీరందరికీ జిల్లా జూడో అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ భాస్కర్ నాయుడు, డాక్టర్ మురలీకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన బ్లూ మూన్ విద్యార్థులు

విశాలాంధ్ర - కదిరి టౌన్ : గౌరి బీడునూర్‌లోని సైన్‌టన్స్ స్కూల్‌లో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బ్లూ మూన్ స్కూల్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటారు. పలు పతకాలు గెలుచుకొని పాఠశాల పేరును దేశవ్యాప్తంగా నిలబెట్టారని విద్య సంస్థల చైర్మన్ శివ శంకర పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విజేతలకు బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్‌పర్సన్ మంచు శివ శంకర్ స్వయంగా ప్రశంసాపత్రాలు ,మెడల్స్, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, "కరాటే విద్య అమ్మాయిల ఆత్మరక్షణకు, శారీరక దృఢతకు మాత్రమే కాకుండా, ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల్లోనూ సహకరిస్తుందన్నారు. ఈ సర్టిఫికెట్లు జీవితంలో చాలా ఉపయోగపడతాయన్నారు. ప్రశంసా పత్రాలను అందుకున్న విజేతల వివరాలు నికిత - కటా కుమితే విభాగాల్లో 1వ స్థానం ఎస్. విష్ణువర్ధన్ - కటా 3వ స్థానం, కుమితే 1వ స్థానం ఎస్. మనోహర - కటా 3వ స్థానం, కుమితే 1వ స్థానం పావని - కటా 1వ స్థానం ప్రమేష్ - కటా 3వ స్థానం, కుమితే 3వ స్థానం జగదీష్ - కటా 2వ స్థానం, కుమితే 2వ స్థానం ఈ ఘన విజయం విద్యార్థుల కఠిన సాధన, కోచ్‌ల అంకితభావం ఫలితం. స్కూల్ యాజమాన్యం విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యాజమాన్య ప్రతినిధులు హెచ్ఎం సురేందర్ రెడ్డి, మధు రెడ్డి, పీ.ఈ.టి రామంజిల్ రెడ్డి, పీ.ఈ.టి డేనియల్ గార్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటి చెప్పేలా తిరంగ ర్యాలీ

విశాలాంధ్ర - నల్లమాడ : మండలం కేంద్రములో పురవీధులలో దేశభక్తిని చాటి చెప్పేలా తిరంగ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో మానహారంగా ఏర్పడి హర్ ఘర్ తిరంగా ఉద్దేశ్యం గురించి వివరించారు. 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలో సందర్భంగా ఆగస్టు 2 నుంచి 15వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి భారత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపడానికి, స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహానుభావుల స్మరించుకోవడం కోసం వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేందర్ రెడ్డి, ఎస్సై సతీష్ కుమార్ , శ్రీనివాసులు, బీజేపి నాయకులు సుదర్శన్, నరశింహులు, హనుమంతురెడ్డి, వాసు టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో గత 15రోజులుగా పట్టణ ప్రజలు తీవ్ర త్రాగునీటి సమస్య ఎదుర్కోవడం వాటిపై ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మున్సిపల్ ఉన్నతాధికారులు, విద్యుత్ ఉన్నత అధికారులతోనూ సమస్యపై మాట్లాడి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది అని వార్తలు తెలిపారు. పరిటాల శ్రీరామ్ ఆదేశాలను అనుసరించి పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు,విద్యుత్ ఈ ఈ శివరాం,విద్యుత్ ఏడి,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ ఈ ఈలు, డిఇలు పార్నపల్లి డ్యాం వద్దకు వెళ్లి విద్యుత్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఈ ఈ శివరాం మాట్లాడుతూ తొందరలోనే విద్యుత్ సమస్యను పరిష్కరించి ధర్మవరం పట్టణ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా చేస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో విద్యుత్ సమస్య పూర్తిగా తీరుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

సంస్కరణలు బోధన సరళ తరానికా.. సంక్లిష్టానికా..!

విశాలాంధ్ర-నంబులపూలకుంట: విద్యారంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రోజురోజుకు ఉపాధ్యాయునిపై బోధనేతర పనుల భారం మోపుతూ బోధనకు దూరం చేసే విధంగా ఉన్నాయని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి విమర్శించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని ఒకవైపు ఘోషిస్తుంటే మరోవైపు ప్రభుత్వం రోజు రోజుకు బోధనేతర పనుల భారం మోపుతూ బోధనకు దూరం చేస్తుందని తెలిపారు. స్వేచ్ఛ పూరిత వాతావరణంలో బోధనకు అవకాశం లేనప్పుడు సామర్థ్య దార బోధన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పాఠశాలల ప్రారంభం నుండి వివిధ రకాల యాప్ నిర్వహణ, ఆన్లైన్ పనులు, యోగాంధ్ర, మెగా పేరెంట్స్ మీటింగ్, ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ, లీడర్షిప్ ట్రైనింగ్ లాంటి బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతు న్నారని, దీనివల్ల విద్యార్థులకు బోధన కుంటుపడుతుందని తెలిపారు. పిడి సందీప్, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, రమణయ్య, వెంకటరమణారెడ్డి, పూర్ణానంద రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్సార్ రంగనాథన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్రి పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి గ్రంథాలయమునకు రంగనాథం చేసిన సేవలను గ్రంథాలయ అధికారిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. సిబ్బంది రాము ,సరస్వతమ్మ, రమణా నాయక్, గంగాధర్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా యోగి

విశాలాంధ్ర-తనకల్లు: తనకల్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా జనసేన పార్టీకి చెందిన యోగి ఎన్నికయ్యారు. మండలంలో జనసేన పార్టీ కార్యక్రమాలతో పాటు జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ యువతలో స్ఫూర్తి నింపుతున్న యోగికి పదవి రావడం సంతోషించదగ్గ విషయమని జనసేన శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. డైరెక్టర్ గా ఎన్నికైన యోగి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని ఈ పదవి రావడానికి సహకరించిన కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తో పాటు జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండా లని ఆర్డిఓ ఆర్డీవో సువర్ణ మంగళవారం ఎనుములపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డిఓ స్వయంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రాలను అందించారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఆల్బెండజోల్ మాత్రలను సంవత్సరానికి రెండు సార్లు వేసుకోవాలన్నారు. నేటి నుంచి 20వ తేదీ వరకు ప్రతి పాఠశాల కళాశాలలో ఉచితంగా ఈ మాత్రలు అందించడం జరుగుతుందని తెలిపారు. శరీరంలో నులిపురుగులు లేకపోతే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకోగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సునీల్, వైద్య ఆరోగ్యశాఖ కోఆర్డినేటర్ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 13, ఆగస్టు 2025

వాడి వేడిగా సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం ఎంపీడీవో కార్యాలయంలోని మంగళవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మడకశిర మార్కెట్, యార్డ్ చైర్మన్,గురుమూర్తి స్వామి, అమరాపురం మండలంసింగల్ విండో అధ్యక్షులు గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగావిద్యుత్, శాఖ,వైద్య ,ఉపాధి హామీ,ఐసిడిఎస్, తదితర శాఖలపై సభ్యులు అధికారుల మధ్య వాడి వేడిగా చర్చ జరిగాయి. ఈసందర్భంగా ఎంపీటీసీలు నారాయణ గౌడ, హనుమంతరాయప్ప,కోఆప్షన్ మెంబర్,రసూల్,బాషా, తదితరులు పలు శాఖ అధికారుల తీరుపైమండిపడ్డారు.గ్రామాల్లో సక్రమంగా విద్యుత్ సరఫరా కావడంలేదని అదేవిధంగావిద్యుత్ వైర్ల కింద పెరిగిన చెట్ల, కొమ్మలను నరికి వేయలేక పోవడంతో చెట్లకువిద్యుత్, వైర్లకు,మధ్యరాపిడిజరిగివిద్యుత్, షాక్,తగిలే అవకాశాలు ఉన్నాయని అలాంటప్పుడు లైన్ మాన్ లు అడిగితే ఏ ఈ పైన, ఏఈని అడిగితే లైన్ మేన్‌ల పైనఒకరికొకరు. చెప్పుకుంటున్నారని అలాంటప్పుడుతాము ఎవరిని అడగాలని సభ్యులు విద్యుత్ అధికారి సిద్దేశ్వర్ ను ప్రశ్నించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు పరచడం లేదని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన హామీల ప్రకారం వాటిని నెరవేర్చాలని సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐసిడిఎస్,వైద్య, విద్య,తదితర శాఖలపై వాడి వేడిగా చర్చజరిగింది. ఎంపిటిసి నారాయణ గౌడ మాట్లాడుతూ గత సర్వసభ సమావేశంలో మడకశిర శాసనసభ్యులు కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందని ఆ హామీలను త్వరిత గతిన నెరవేర్చడానికి చొరవ తీసుకోవాలని సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ విద్యుత్ ఇరిగేషన్ ఐసిడిఎస్ఉపాధిహామీతదితర శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమరాపురం మండలంలో చాలామంది వక్కతమలపాకు రైతులు ఉన్నారని వారికి మార్కెట్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి ముందు ఉంచగా ఆయన అందుకుస్పందిస్తూ ఇప్పటికే అమరాపురం మండలంలో వక్కరైతుల సౌకర్యార్థం. మడకశిర శాసన సభ్యులు ఎమ్మెస్,రాజు,దానికిఅవసరమైన స్థలాన్ని సేకరించి వక్క మార్కెట్ ,ప్రాసెసింగ్ యూనిట్,కోసం దాదాపు 15 కోట్ల రూపాయలను ఇప్పటికే మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు చేతుల మీదుగా దానికి సంబంధించి భూమి పూజ కూడాచేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రైతుల సమస్యల పరిష్కారం కోసం సహకరించి అన్ని విధాలుగా పనులు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఇదేగాక అమరాపురం పట్టణంలో సరైన కూరగాయ మార్కెట్ సౌకర్యం లేకఇరుకటి స్థలంలోకూరగాయలు,విక్రయం కొనుగోలు చేసేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ సంత మార్కర్ సౌకర్యాన్నికల్పించి, ఆదుకోవాలని సభ్యులు మార్కెట్ చైర్మన్ గురుమూర్తి స్వామి దృష్టికి తీసుకెళ్లగా అందుకు కూడా ఆయనసానుకూలంగా,స్పందిస్తూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో చర్చించి ఆ సమస్యను కూడా పరిష్కరించే విధంగా తాను కృషి చేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. ఎంపీడీవో రామారావు, ఎంపీపీ ఈరన్న సింగల్ విండో అధ్యక్షులు గణేష్ ,మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి స్వామి,వైస్ ఎంపీపీకృష్ణమూర్తి, వ్యవసాయ అధికారిమంజునాథ్, అమరాపురం పిహెచ్‌సి, డాక్టర్ అంబరీష్,ఇరిగేషన్,ఆర్డబ్ల్యూఎస్,ఏఈలు హరీష్, భార్గవ్, ఎస్సీ బీసీ హాస్టల్‌ల వార్డెన్ మాధవి, కోఆప్షన్ సభ్యులు రసూల్ బాషా, ఐసిడిఎస్, సూపర్వైజర్ సన్నమ్మ,విద్యుత్, ఏఈ సిద్దేశ్వర్ ,జెడ్పిటిసి సభ్యురాలు స్వారక్క,ఈఓఆర్డి సుధాకర్,ఉపాధి హామీ ఏపీవో శివన్న,ఎంపీటీసీలు,నారాయణ గౌడ, హనుమంతరాతప్ప, ఓంకార స్వామి,వనసర్పంచ్ నాగవేణిహితేంద్ర,ఎంపీటీసీలు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగల్ విండో అధ్యక్షులకు సన్మానం.... అమరాపురం మండలం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామికి అదే విధంగా అమరాపురం మండలం సింగల్ విండో అధ్యక్షులు గణేష్ కు ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు కలిసి సన్మానం చేశారు.

టీడీపీ రైతు సంక్షేమ ప్రభుత్వం

విశాలాంధ్ర-పుట్టపర్తి: టిడిపి రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞతలు తెలుపుతూ వందలాది ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ రైతు ర్యాలీని గణేష్ సర్కిల్,సాయి ఆరామం ,ఆర్టీసీ డిపో ,చిత్రావతి రోడ్డు, కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం, బుక్కపట్నం చెరువు కట్టపై,కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్, మీదుగా మార్కెట్ యార్డు వరకు రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ. 3174 కోట్లు రైతు ఖాతాకు మంజూరు చేసామని తెలిపారు. సత్యసాయి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,65,040 రైతులకు రూ.180 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందజేసినట్లు వెల్లడించారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞత చెప్పాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను 98 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుండెల్లో పెట్టుకోవాలని కోరారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాంరెడ్డి, పి సీ గంగన్న, పత్తి చంద్రశేఖర, సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మ కమలానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో ముత్తులూరి అనిత, అశోక్ దంపతులు ఇంట్లో అరుదైన బ్రహ్మ కమలం విరబూసింది. సోమవారం అర్ధరాత్రి విరబూసిన వెంటనే కుటుంబ సభ్యులు కమలానికి పూజలు నిర్వహించారు. అరుదుగా ఏడాది ఒకసారి విరబూసి బ్రహ్మ కమలాలు ఇదివరకు హిమాలయ పర్వతాల్లో లభించే మొక్క కాగా అది కాలక్రమేణ ప్రతి ఇంటి ఆవరణంలో పెంచడం జరుగుతూ వస్తుంది ఈ మొక్కపై ఆకులు రూపాంతరం చెందుతాయని చెబుతారు.

ముగిసిన లక్ష్మీ వెంకటేశ్వరుడి పవిత్ర ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 11వ 12వ తేదీలలో పవిత్ర ఉత్సవాల వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజు మంగళవారం శ్రీ భూ లీలా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరణ, సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ పూజలు చేశారు. తదుపరి ప్రత్యేక పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకాలు, వివిధ రూపాలలో హోమంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు సహాయ సహకారాలను అందించారు. రెండు రోజులు పాటు విజయవంతంగా నిర్వహించినందుకు పేరుపేరునా కమిటీ వారు భక్తాదులకు, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెటీకలకుళ్లాయప్ప, సాగా సురేష్, రంగా శ్రీనివాసులు, గుద్దుటి రామాంజనేయులు, దత్త శివ, శంకర సంజీవులు, బిళ్ళే నాగప్ప, ఎస్డిహెచ్ఎస్ వాలంటీర్లు సుఖానంద, నాగరాజు, పెద్దన్న అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "అంతర్జాతీయ యువజన దినోత్సవం"ను ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్. చిట్టెమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం, ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారు అని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం, వారినిదేశంలో భాగస్వామ్యం చేయడం, వారి విజయాలను గుర్తించడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. డా.బి.త్రివేణి, డా. ఎస్.షమీఉల్లా, ఎస్.పావని, వి.హైమావతి, ఎస్.తాహిర్ ,ఎం.పుష్ప, బి.ఆనంద్, జి.మీనా, జి.ధనుంజయ, తదితర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది ,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాఘవేంద్రుడి ఆరాధన మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో 39వ ఆరాధనా మహోత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, భక్తాదులు నడుమ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మూడవ రోజు మంగళవారం అర్చకులు ఉత్తరాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి గణపతి పూజతో మొదలై పంచామృతాభిషేకము పల్లకి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తాదులు నడమ నిర్వహించారు. తదుపరి సాయంత్రం ఉయ్యాల ఉత్సవం కన్నుల పండుగగా భక్తాదులు దాతల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ వారితోపాటు భక్తాదుల సహాయ సహకారాలతో నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ మూడు రోజులు నిర్వహించబడే ఆరాధనా మహోత్సవ వేడుకల్లో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం

విశాలాంధ్ర-గుంతకల్లు: దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్ట మొదట పిలుపునిచ్చింది కమ్యూనిస్టు పార్టీయే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని సీపీఎం పట్టణ కమిటీ అధ్వర్యంలో కామ్రేడ్ హంపి రెడ్డి భవనం నందు స్వాతంత్రోద్యమము కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై బహిరంగ అధ్యయన వేదికను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అనేక శక్తులు ఉద్యమిచ్చాయినీ కులము, మతము, ప్రాంతము, భాష తేడాలు లేకుండా బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని పారదోలేటట్లు ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గిలి రమేష్ పాల్గొన్నారు.

శ్రావణ మంగళవారం.. భక్త పరవశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయం పవనసుతుడి నామస్మరణతో మార్మోగింది. శ్రావణ మాసం మూడవ మంగళవారం సిందూర అలంకరణలో నెమకలు ఆంజనేయస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులుసుప్రభాతసేవ, గంగ జలాభిషేకం చేసి, పుష్పమాలలు, ఆకు పూజ తదిత ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలించారు. లైన్లో నిలిచి దర్శన భాగ్యం పొందారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవినహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనున్న అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జూనియర్ కళాశాలలు కలిపి 4552 మంది విద్యార్థులకు మంగళవారం నులి పురుగుల నివారణకు, ఆల్ బెండజాల్ మాత్రలు వేశారు. 98 శాతం విద్యార్థుల కు వేయడం జరిగిందని, మిగతా 2శాతం విద్యార్థులకు ఈనెల 22 వ తేదీ న మా అప్ డే వేయడం జరుగుతుందని వైద్యాధికారులు పద్మజ, మంజునాథ్ తెలిపారు. అంగన్వాడి సిబ్బంది, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రాథమిక వైద్యాధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఎం పి హెచ్ ఈ ఓ. మల్లప్ప, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీ, నాగరత్న, నారాయణమ్మ, మంజుల, ఎమ్ యల్ హెచ్ పి. శాంత కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడి మాన్యం భూమిలో రహదారి వ్యతిరేకిస్తున్న కౌలు రైతులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సారగుండ్లపల్లి గ్రామానికి సమీపంలో శిథిలమైన బోడి చెంద్రాయని గుడి మూసివేసి దశాబ్దం అవుతున్నా ఇప్పుడు ఆ గుడికి రహదారంటూ ఉపాధి హామీ పథకం ద్వారా 4.50 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని,భూములు లేని తాము గుడి మాన్యం భూములు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటుంటే తమ నోటి కాడ కూడు లాగేసుకుంటున్నారని సారగుండ్లపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతులు రాజప్ప,కదిరప్ప,భాస్కర్ రెడ్డి,ఆదినారాయణ,శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములు తమ ఆదాయం కోసం అభివృద్ధి పనుల నెపంతో ఎక్కడబడితే అక్కడ,అవసరం లేని చోట పనులు కల్పించుకుని పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. దేవాదాయ శాఖకు చెందిన అధికారులు ఎవ్వరూ రోడ్డు నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని పరిశీలించకుండానే ఎలా అనుమతులు ఇస్తారంటూ,ఉపాధిహామీ పథకంలో పనులు గుర్తించే ముందు గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులు, వేతనదారులతో తీర్మానాలు చేసిన తరువాతనే పనులు చేపట్టాలి. కానీ రహదారి పనుల విషయం గోప్యంగా ఉంచి పనులు ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉపాధిహామీ ఇంచార్జ్ ఏపీవో శ్రీధర్ రెడ్డిని వివరణ కోరగా సారగుండ్లపల్లి గ్రామానికి చెందిన రామక్రిష్ణ రెడ్డి ఎండోమెంట్ ద్వారా అనుమతి తీసుకున్నామని,పనులు కల్పించాలని కోరడంతో రోడ్డు పనులు ఉపాధిహామీ ద్వారా ప్రారంభించామని తెలిపారు. రైతులు ఆక్షేపిస్తే పనులు నిలిపివేస్తామని అన్నారు.

విద్యార్థినులకు నులిపురుగు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగు నివా రణ దినోత్సవం సందర్భంగా కళాశాలలోని విద్యార్థినులకు నులిపు రుగు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టిలో ఉంచుకొని నులిపురుగు మాత్రలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మాత్రలు విద్యార్థులు మింగడం వల్ల నులిపురుగులు శరీరంలో ఆరోగ్యాన్ని దెబ్బతీయడానికి ఆస్కారం ఉండదని ఈ మాత్రలు మానవ శరీరంలో చాలా ఉపయోగకరంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ లలిత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సరిత భాయ్, గీత,అధ్యాపకులు శివలింగప్ప అనురాధ శ్రీనివాసులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యమే దేశసౌభాగ్యం

విశాలాంధ్ర - హిందూపురం : పిల్లల సంపూర్ణ ఆరోగ్యం మన భాధ్యతని, విద్య వైద్య అంగన్వాడి శాఖల మరియు ప్రజల భాగస్వామ్యంతో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్. ఫైరోజా బేగం గారన్నరు . హిందూపురం జిల్లా అస్పత్రి లోని పిపియూనిట్ సందర్శించి సిబ్బందికి తగు సూచనలుస్తూ పిల్లలకు ఆల్బెండజోలు మాత్రల పంపిణీ ద్వారా రోగ నిరోధక శక్తి పెంచుతూ పోషకాల వినియోగం ద్వారా రక్తహీనతను నిరోధించి విద్యాభివృద్ధికి అవసరమైన జ్ఞాపకశక్తి కి తోడ్పడుతుందని, తద్వారా పిల్లల మంచి భవిషత్ కు బాటవేసినవార మౌతామని అందువలన ఈ కార్యక్రమం మహోన్నత మైనదిగా అభివర్ణించారన్నారు. నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అందరు సమిష్టి కృషిగా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పిపియూనిట్ వైద్యాధికారి డా కెసికె.నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.శ్రీదేవితో బాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం మండల కార్యాలయ సమావేశ భవనము నందు ఈఓఆర్డి కమలా బాయి ఆధ్వర్యంలో ఎంపీటిసి శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. వారి సందర్భంగా అధికారులతో చర్చలు నిర్వహించి అధికారులు ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అలాగే ప్రతి గ్రామం నందు ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి క్రాప్ బుకింగ్ చేయాలని వ్యవసాయ అధికారులకు తెలియజేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వర్షపు నీటిని ఇంకి పట్టుకోవడానికి డ్రామా అధికారులు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ వారిని ప్రగతి వివరణ ఇచ్చారు, సర్వసభ్య సమావేశానికి మండల ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ 1చంద్రకళ వైస్ ఎంపీపీ 2రామాంజనేయులు, సమావేశానికి హాజరు కాలేక పోయారు. మండల అభివృద్ధి అధికారి కూడా అధికార విధులలో వేరే చోటికి వెళ్లడం వలన ఈవోఆర్‌డి ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై పరిశీలన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి అధికారి డా.గంగాధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో ఎన్డిడి అమలు వివరాలు తెలుసుకొని, సమీప పాఠశాలలో వంటసిబ్బంది పరిశుభ్రత పరిశీలించారు. టేకులోడు గురుకుల పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల వయస్సు గల 5,419 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించినట్లు డా.లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జయచంద్ర కుమార్, పిహెచ్ఎం లీలావతి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షిలో జాతీయ జెండా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-లేపాక్షి: ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా లేపాక్షిలో 600 అడుగుల భారీ జాతీయ జెండాని బిజెపి నాయకులు విద్యార్థులు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి అధ్యక్షతన స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల ఓరియంటల్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు బస్టాండ్ ఆవరణ నుండి నంది విగ్రహం వరకు జాతీయ జెండాను ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జరిగే స్వాతంత్ర వేడుకలకు ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తి బాధ్యతతో ప్రతి ఇంటిపై జెండాను ఉంచి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటాలని తెలిపారు. మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే వేడుకలను ఓ పండగల నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర పోలీస్ సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు నాయకులు ఆది మూర్తి ఆనందప్ప నాగభూషణ భద్రి దత్తు ఆంజనేయులు రాజు అవినాష్ రెడ్డి గోవింద్ రెడ్డి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-గాండ్లపెంట: మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జి అశోక్ కుమార్ అధ్యక్షతన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామల కేశవ రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ భారీగా నిర్వహించారు. జాతీయ జెండా రూపకల్పన,ఆవశ్యకత గురించి ప్రజలకు,విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి పౌరుడు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ బాబురావు,ఏపీవో చంద్రశేఖర్,ఎంఈవో క్రిష్ణ నాయక్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా, తూపల్లి సర్పంచ్ గజ్జల సిద్దారెడ్డి, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జీ వేమయ్య , శ్రీనివాసులు,ఎన్‌పికుంట ఇంతియాజ్, చిన్న బాబా ఫక్రుద్దీన్, బాబ్జాన్, రెవెన్యూ సిబ్బంది, ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నిక

విశాలాంధ్ర-కదిరి టౌన్: శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం 14 వ మహాసభలు కదిరిలో మంగళవారం జరిగాయి.ముఖ్య అతిథిలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి రాంభూపాల్ హాజరయ్యారు. ఈ మహాసభలో 11మందితో కూడిన సిపిఎం పార్టీ సత్యసాయి జిల్లా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. జిల్లా కార్యదర్శిగా కదిరి పట్టణానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు రామకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులుగా జడ్పీ శ్రీనివాసులు, ఈఎస్ వెంకటేష్, జిఎల్ నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, పెనుగొండ హరి, జంగాలపల్లి పెద్దన్న, జగన్మోహన్, ప్రవీణ్ కుమార్, శ్రీదేవి లను ఎన్నుకొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక కెజిబివి పాఠశాల విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆకలి మందగించటం,రక్తహీనత,పోషకాహార లోపం,నీరసంగా ఉండటం, వికారం, వాంతులు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారికి ఈ మాత్రలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు ఆనంద్ వర్ధన్,బాలాజీ నాయక్,ఎస్ ఓ రిహానా,సిహెచ్చెన్ నాగలక్ష్మి,ఏ ఎన్ ఎమ్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన పెంచాలి

విశాలాంధ్ర-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఒ ఆఫీసు వద్ద ప్రారంభమై తెలుగు తల్లి విగ్రహం మీదుగా అంబేద్కర్ సర్కిల్, జడ్జి బంగాళా మీదుగా తిరిగి టీఎంహెచ్వో ఆఫీసు వరకు జరిగింది. ర్యాలీ ప్రారంభిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి మాట్లాడుతూ ఈ సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు నెలల పాటు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 400స్కూల్స్ 80కి పైగా కాలేజీలలో హెచ్ఐవి హెచ్ఐవి, సుఖ వ్యాధుల నియంత్రణ మరియు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే చెడు ప్రభావం పై ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. పోస్టర్లను డి ఎం హెచ్ ఒ, ఇతర అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి ఓబులు, ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ సూపర్వైజర్ జీ. వి.రమణ, మురళి మోహన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, కేటి రంగ ప్రసాద్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏడాది వయస్సు నుండి 19సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు పిల్లలచే మింగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ తేజస్వి హాజరయ్యారు. చాబాల సర్పంచ్ జగదీష్, సామాజిక సేవ కార్యకర్తలు బెంజిమెన్, మల్లికార్జున, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, వైద్య సిబ్బంది నాగ శంకర్, సుశీలమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుత్తి: ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్, అనంతపురం పి.నాగమద్దయ్య వారు, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్), అనంతపురం ఎం.శ్రీరామ్‌తో కలిసి గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, నవోదయం 2.0 స్థితిని సమీక్షించారు. నాటుసారా పీడిత గ్రామాలను నాటుసారపై నిరంతర దాడులు నిర్వహిస్తూ సార రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, బైండోవర్లు, పెండింగ్ అరెస్టు కంప్లీట్ చేయాలి, నవోదయం విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎన్‌డిపిఎల్, ఎన్ డి పి ఎస్ నేరాలను కూడా సమీక్షించారు. గుత్తి పట్టణంలోని 2బి బార్ల కోసం రాబోయే బార్ పాలసీ కోసం అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. అనుమానిత ప్రదేశాలలో ఎన్ డి పి ఎస్ నేరాలపై నిఘా సేకరించడానికి, మాదకద్రవ్యాల వ్యాపారులను పట్టుకోవడానికి మరిన్ని సూచనలు జారీ చేశారు. ఎక్సైజ్ఐ యాప్ ద్వారా ఉల్లంఘనలను అరికట్టడానికి ఏ 4 దుకాణాలు, 2బి బార్‌లపై నిరంతర నిఘా కోసం డిప్యూటీ కమిషనర్ వారు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అదేవిధంగా మరోవైపు ఎన్ డి పి ఎల్ నేరాలు ఎన్‌డిపిఎస్ నేరాల ప్రవాహాన్ని తగ్గించడానికి కూడా సూచనలు జారీ చేశారు. గుత్తి ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్-ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డిటిని కాపాడాలని వజ్రకరూరులో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆర్డీటీని కాపాడాలని కోరుతూ ఆర్డీటీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో వజ్రకరూరు మండల కేంద్రంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా సంస్థ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ లతవరం చంద్రశేఖర్, సమన్వ యకర్త మీనుగా గోపాల్, మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తుందని ప్రధానంగా పిల్లల చదువులు, వైద్యం, ఇళ్ల, బడి, వ్యవసాయంతోపాటు పలు రంగాల్లో అనేక సేవలు చేస్తోందన్నారు. అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎను రెన్యువల్ చేయకపోవడంతో సంస్థ మనుగడకే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆర్డీటీ సేవలు కొనసాగాలంటే తప్పనిసరిగా ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మారేన్న, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా,చాబాల సర్పంచ్ జగదీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బెంజిమెన్ ఆర్డిటి మహిళా సంఘాల లీడర్లు, సంస్థ ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.